# పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం

## బాచుపల్లి ప్రాంగణం, హైదరాబాదు

రిజిస్ట్రార్
పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం
హైదరాబాదు తేది - 5- 2024.

ఆర్యా,

పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం ప్రకటించిన ప్రకారం 2024-25 సంవత్సరానికి గ్రంథ ముద్రణకు ఆర్థిక సహాయం పథకం కింద వివరాలను పొందుపరుస్తూ ఆర్థిక సహాయాన్ని అందించవలసిందిగా అభ్యర్థిస్తున్నాను.

1. రచయిత/ దరఖాస్తు దారు పేరు :
2. పూర్తి చిరునామా (పిన్ కోడ్ తో సహా) :
3. పుట్టిన తేది, వయస్సు :
4. దరఖాస్తు దారు వృత్తి, సంవత్సరాదాయం :
5. ప్రస్తుతం ప్రచురించదలచిన పుస్తకం పేరు (లిఖిత/టైపు/డి.టి.పి ప్రతిని జతపరచాలి) :
6. ఇతర రచనలు (ముద్రితాలు మాత్రమే) :
7. గ్రంథం ఏ ప్రక్రియకు సంబంధించినది :
   (కవిత, నవల, విమర్శ, కథ, నాటకం, నాటిక, పిహెచ్.డి, ఎం.ఫిల్ సిద్ధాంత గ్రంథం , ఇతరాలు పునర్ముద్రణ,అనువాదం వివరంగా పేర్కొనాలి)
8. గ్రంథం ముద్రించవలసిన ప్రతుల సంఖ్య, సైజు, అచ్చులో పుటల సంఖ్య :
9. అంచనా ఖర్చు వివరాలు :
   ఏదేవి ప్రింటింగ్ ప్రెస్ నుంచి గ్రంథ ముద్రణ ఖర్చుల అంచనాలకు సంబంధించిన కొటేషన్ ను విధిగా జతపరచాలి (పుస్తకం సైజు, పుటలసంఖ్య, ప్రతుల సంఖ్య కొటేషన్ లో విధిగా పేర్కొనాలి)
10. ఇంతకు పూర్వం తెలుగు విశ్వవిద్యాలయం నుండి : ఆర్థిక సహాయం లభించిందా? వివరించండి.

## రచయిత డిక్లరేషన్

పైన పేర్కొన్న వివరాలన్నీ యదార్థాలనీ, ఈ రచన, దీనిపై హక్కులు పూర్తిగా నా స్వంతమనీ ధృవీకరిస్తున్నాను. ప్రచురణకు ఆర్థిక సహాయం మంజూరైతే విశ్వవిద్యాలయం నిబంధనావళికి లోబడి నిర్ణీత గడువులోగా తప్పనిసరిగా పుస్తక ముద్రణ చేసి విశ్వవిద్యాలయానికి సమర్పిస్తాను.

సంతకం :
తేది :
చరవాణి నం:

## నియమ నిబంధనలు – సూచనలు

1. తెలుగు సాహిత్యంలోని వివిధ ప్రక్రియలకు చెందిన సృజనాత్మక, విమర్శ , పరిశోధనాత్మక రచనలు, విశ్వవిద్యాలయాల నుండి ఎం.ఫిల్, పిహెచ్.డి పొందిన పరిశోధనాత్మక సిద్ధాంత వ్యాసాలు , ఆర్థిక సహాయం పొందడానికి అర్హమవుతాయి.

2. రచనలు తెలుగు భాషలోనే గాక తెలుగు భాష, సాహిత్యం, సంస్కృతి, జానపద విజ్ఞానం, చరిత్రాది విషయాలకు సంబంధించి ఇతర భాషల్లో ఉన్నా పరిశీలనకు అర్హమవుతాయి.

3. తెలుగు భాష సాహిత్యం, సంస్కృతుల వికాసానికి తోడ్పడే అనువాదాలు, అనుసరణలు కూడా ఆర్థిక సహాయానికి అర్హతను కలిగి వుంటాయి.

4. పుస్తక ముద్రణకు ఆర్థిక స్తోమతలేని వారికి ప్రాధాన్యమివ్వడం జరుగుతుంది.

5. విశ్వవిద్యాలయం నుంచి ఆర్థిక సహాయం పొందిన రచయితలు పుస్తకాల్ని తమంతట తాము ముద్రించుకోవాలి. ప్రచురణ సంస్థల ద్వారా ముద్రించరాదు. అలా ముద్రిస్తే ఆర్థిక సహాయం విడుదల చేయడం జరగదు.

6. ముద్రణలో మూలగ్రంథం (అభిప్రాయాలు, పీఠికలు, మొదలైనవి కాకుండా) కనీసం 1/ 16 క్రౌన్ సైజులో 60 పుటలకు తగ్గకుండా ఉన్నప్పుడే పరిశీలనకూ, సహాయానికి అర్హమవుతుంది.

7. సిద్ధాంత గ్రంథ రచయితలు విశ్వవిద్యాలయం నుంచి ముద్రణకై పొందిన అనుమతి పత్రాన్ని విధిగా దరఖాస్తుకు జతపరచాలి.

8. గ్రంథం లిఖిత/ టైప్ చేసిన డిటిపి ప్రతిని బైండుచేసి పంపాలి. పత్రికల్లో ప్రచురించినవయితే వాటి జిరాక్స్ ప్రతిని బైండ్ చేసి పంపవచ్చు.

9. ఒకసారి ఆర్థిక సహాయం పొందినవారు మళ్ళీ 5 సంవత్సరాల వరకు దరఖాస్తు చేసుకోరాదు.

10. ఒకే రచయిత యొక్క ఒక గ్రంథానికి మాత్రమే ఆర్థిక సహాయానికి అర్హమవుతుంది.

11. ఒకసారి అచ్చయిన పుస్తకం 10 సంవత్సరాలు దాటిన తర్వాత మాత్రమే పునర్ముద్రణ కోసం ఆర్థిక సహాయానికి అర్హమవుతుంది. గతంలో విశ్వవిద్యాలయం నుండి ఆర్థిక సహాయం పొందిన రచన పునర్ముద్రణకు అర్హంకాదు.

12. ఆర్థిక సహాయం మంజూరు చేసిన తర్వాత నిర్ణీత గడువులోగా గ్రంథ ముద్రణ పూర్తిచేసి 20 ప్రతులు విశ్వవిద్యాలయానికి సమర్పించాలి. గడువులోగా ముద్రణ పూర్తి చేసి ప్రతులు సమర్పించని పక్షంలో మంజూరు చేసిన ఆర్థిక సహాయాన్ని ఉపసంహరించుకునే హక్కు విశ్వవిద్యాలయానికి ఉంటుంది.

13. మొత్తం గ్రంథం ముద్రణ పూర్తిచేసి 20 ప్రతులు విశ్వవిద్యాలయానికి అందజేసిన తర్వాతే మంజూరైన మొత్తం సొమ్ము ఒకేసారి విడుదల చేయడం జరుగుతుంది. 20 ముద్రిత ప్రతులతోపాటు రూ. 1 రెవెన్యూ స్టాంపు అతికించి సంతకం చేసిన అడ్వాన్స్ స్టాంపు రశీదు విధిగా పంపాలి.

14. గ్రంథాదిలోని ఇన్నర్ టైటిల్ లో "పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం ఆర్థిక సహాయంతో ముద్రితం, పుస్తకంలోని అభిప్రాయాలు రచయిత స్వంతం. వాటితో విశ్వవిద్యాలయానికి ఎటువంటి బాధ్యతలేదు". అని విధిగా ముద్రించాలి. ఈ విధంగా కాక మార్పు చేస్తే మంజూరైన ఆర్థిక సహాయం విడుదల చేయడం జరగదు.

15. ఆర్థిక సహాయం మంజూరైన తర్వాత గ్రంథంలో ఎలాంటి మార్పులు, చేర్పులు చేయరాదు.

16. గ్రాంటు మంజూరు విషయంలో తుది నిర్ణయం విశ్వవిద్యాలయానిదే.

17. ఆర్థిక సహాయం కోసం అందజేసిన మీ రాతప్రతిని ఆర్థిక సహాయం మంజూరైందీ లేనిదీ తెలియజేసిన 15 రోజుల్లో తిరిగి తీసుకెళ్ళాలి. ఆలస్యం చేస్తే ఆ ప్రతిపై విశ్వవిద్యాలయానికి ఎటువంటి బాధ్యతా ఉండదు.

18. కొటేషన్ లో పేర్కొన్న పుటల సంఖ్య తగ్గితే, ఆ మేరకు మంజూరు చేసిన సొమ్ము తగ్గించడం జరుగుతుంది.

రిజిస్ట్రార్

<u>సూచనలు</u>

1. ఏదైనా ప్రింటింగ్ ప్రెస్ నుంచి పుస్తకం ముద్రణకు ఎంత ఖర్చవుతుందో వివరాలతో ఒక కొటేషన్ ను జతపరచాలి. కొటేషన్ లో పుస్తకం సైజు, పుటల సంఖ్య, ప్రతుల సంఖ్య విధిగా పేర్కొనాలి.

2. సంక్షిప్తంగా మీ బయోడేటాను కూడా జతపరచాలి.

3. దూరప్రాంతాల నుండి పంపేవారు దరఖాస్తుతో పాటు మీ ప్రతిని తిప్పి పంపడానికి వీలుగా తగినన్ని పోస్టల్ స్టాంపులు అతికించిన సరైన చిరునామా వున్న కవరు తప్పక జతపరచాలి. లేని పక్షంలో దరఖాస్తు తిరస్కరించడం జరుగుతుంది.

4. నియమ నిబంధనల ప్రకారం సవ్యంగా లేని దరఖాస్తు తిరస్కరించడం జరుగుతుంది.

5. దరఖాస్తు దారులు ఈ నియమ నిబంధనలు, సూచనలు చదివి, అందుకు బద్ధులై నిర్ణీత దరఖాస్తు ఫారాన్ని పూర్తి చేసి, దానితోపాటు రచన ప్రతిని, ప్రెస్సు నుంచి పొందిన అంచనా వ్యయం కొటేషన్ ను <u>**రిజిస్ట్రార్, పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం, బాచుపల్లి ప్రాంగణం, పరిపాలనా భవనం,సాయి నగర్ రోడ్,మేడ్చల్,మల్కాజ్ గిరి జిల్లా, హైదరాబాదు-500 118**</u> చిరునామాకు పంపాలి.

**6. గ్రంథ ముద్రణ కు ఆర్థిక సహాయం మంజూరైన అనంతరం ఆయా రచయితలు వారి పుస్తకాలు సమర్పించే సమయంలో తాజా వివరాలతో కూడిన వారి బ్యాంకు పాస్ బుక్ జిరాక్స్ ప్రతిని విధిగా సమర్పించవలసిందిగా కోరడమైంది.**

లిఖిత ప్రతితోపాటు పూర్తి చేసిన దరఖాస్తు విశ్వవిద్యాలయానికి అందవలసిన ఆఖరి తేది **<u>31-5-2024</u>**.

రిజిస్ట్రార్